మత సామరస్యాన్ని కాపాడుకుందాం

- ప్రజలకు తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాచకొండ సీపీ
- శివారులో ముమ్మరంగా పోలీసుల తనిఖీలు

సిటీబ్యూరో, మార్చి 30 (నమస్తే తెలంగాణ): తెలుగు నూతన సంవత్సరం ప్రారంభం, తొలి పండుగ ఉగాది పర్వదినం సందర్భంగా ప్రజలకు రాచకొండ సీపీ సుధీర్‌బాబు శుభాకాంక్షలు తెలిపారు. పండుగ వేళల్లో అందరూ మత సామరస్యాన్ని కాపాడేందుకు తోడ్పాటునందించాలని కోరారు. ఆదివారం ఉగాది పండుగ పూర్తి కాగానే సోమవారం రంజాన్ పండుగ జరుగనున్నది. ఈ నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీపీ ఆదేశాలు జారీ చేశారు. దీంతో కమిషనరేట్‌లోని పలు ప్రాంతాల్లో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ప్రత్యేకంగా రంజాన్ రోజు భారీ సంఖ్యలో ముస్లింలు పాల్గొని సామూహిక ప్రార్థనలు చేస్తారు. ఆయా మసీద్, ప్రార్థనలు చేసే మైదానాలలో పోలీసులు డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేయించారు. మరో పక్క వాహనాలు కూడా తనిఖీ చేయాలని సీపీ ఆదేశాలు జారీ చేయడంతో ముమ్మరంగా శివారు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. భువనగిరి జోన్‌లోని యాదగిరి గుట్ట ప్రాంతాలు, భువనగిరి, సరూర్‌నగర్, ఉప్పల్ మున్సిపల్ స్టేడియం, బాలాపూర్ దర్గా ప్రాంతాల్లో పోలీసు బృందాలు ముమ్మర తనిఖీ చేశారు.

ఉద్యోగానికి డబ్బెందుకు?..

- పార్ట్‌టైమ్ ఉద్యోగాల్లో టాస్క్‌ల పేరుతో బురిడీ
- ఈజీగా బుట్టలో పడుతున్న బాధితులు
- లక్షల్లో మోసాలు చేస్తున్న సైబర్‌చీటర్స్
- డబ్బు ప్రస్తావన వచ్చిందంటే మోసమని గుర్తించాలి
- రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసుల సూచన

సిటీబ్యూరో, మార్చి 30(నమస్తే తెలంగాణ): డబ్బు పెట్టకుండా వచ్చేది ఉద్యోగం... పనిచేసినందుకు ఆయా సంస్థల యజమాన్యాలు నెల, వారం, రోజు వారీగా జీతాలు, వేతనాలు ఇస్తుంటారు. ఉద్యోగం చేసేందుకు వెళ్లిన వారు ఎక్కడ కూడా డబ్బులు పెట్టుబడి పెట్టనవసరం లేదు. ఈ చిన్న లాజిక్‌ను మర్చిపోతూ చాలా మంది పార్ట్‌టైమ్ ఉద్యోగాలనగానే గుడ్డిగా నమ్మేసి సైబర్‌నేరగాళ్ల చేతిలో చిక్కి లక్ష రూపాయలు పోగొట్టుకుంటున్నారు. పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో వచ్చే మెసేజ్‌లను చూసి అది నిజమని నమ్మి చాలా మంది ఆయా మెసేజ్‌లకు స్పందిస్తున్నారు. పార్ట్‌టైమ్ జాబ్ ఆఫర్ ఇచ్చేవాళ్లు మొదట చెప్పే విషయాలు అన్ని నమ్మదగినవిగానే ఉంటాయి. మొదట ఎలాంటి పెట్టుబడి లేకుండానే రూ.500 నుంచి వెయ్యి రూపాయల వరకు మీరు చేసిన పనికి జీతం వచ్చిందంటూ నమ్మిస్తారు. ఇంత వరకు బాగానే ఉంటుంది. ఆ తరువాత మీరు ఎక్కువగా టాస్క్‌లు పూర్తి చేస్తే ఎక్కువగా సంపాదించవచ్చంటూ చెప్పడంతో ఈజీగా బాధితులు బోల్తాపడుతున్నారు. టాస్క్‌లు పూర్తి చేయాలంటే డబ్బు మేమెందుకు చెల్లించాలి? అంటూ అక్కడే అనుమానం వ్యక్తం చేస్తూ లోతుగా ఆరా తీస్తే మోసం బారిన పడకుండా జాగ్రత్త పడే అవకాశాలుంటాయి. కానీ సైబర్‌నేరగాళ్లు పేరున్న హోటల్స్, సంస్థలకు సంబంధించిన రివ్యూలు, క్లిక్‌లు, సబ్‌స్క్రిప్షన్స్ చేయాలంటూ సూచించడంతోపాటు పేరున్న కంపెనీ పేరునే వాడుతుంటారు. దీంతో బాధితులు ఈజీగా వారి మాటలు నమ్మేస్తున్నారు. అయితే టాస్క్‌లు పూర్తి చేసేందుకు మీరు మా సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని డబ్బు చెల్లించాలంటూ చెప్పినప్పుడే అనుమానాలు రావాలి. ఉద్యోగమన్నారు, ఇప్పుడు ఇన్వెస్ట్‌మెంట్, టాస్క్‌లు అంటున్నారంటూ అనుమానాలు వ్యక్తం చేయాల్సిన బాధితులు నేరగాళ్లు చెప్పే విషయాలను విని ఈజీగా నమ్మి మోసపోతున్నారు. డబ్బులు ఈజీగా రావని, ఉద్యోగాల విషయంలో డబ్బు ప్రస్తావన వచ్చిందంటే అది మోసమని గుర్తించాలంటూ రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసుల సూచిస్తున్నారు.

ఇటీవల జరిగిన మోసాల్లో కొన్ని..

☛ దమ్మైగూడలో నివాసముండే బాధితుడు ఓ ప్రైవేట్ ఉద్యోగి. అతడి వాట్సాప్‌కు వర్క్‌ఫ్రమ్ హోమ్, ఫ్రీలాన్స్ జాబ్స్ అంటూ మెసేజ్ వచ్చింది. మీరు చేసే ఉద్యోగం ప్రొడక్ట్ రివ్యూస్ రాయడమని, మీకు ఇచ్చిన టాస్క్‌లను పూర్తి చేస్తూ వెళ్లే ప్రతిరోజు రూ. 1,500 నుంచి రూ.5,500 వరకు సంపాదించుకోవచ్చని సూచించారు. నిజమని నమ్మిన ఆ బాధితుడు వాళ్లు ఇచ్చిన లింక్‌ను ఓపెన్ చేసి మొదటి రోజు కొన్ని రివ్యూస్ రాయడంతో రూ. 799 తన బ్యాంకు ఖాతాలోకి వచ్చాయి. ఆ తరువాత టెలిగ్రామ్ గ్రూప్‌లో నంబర్ యాడ్ చేసి మీరు మరింత సంపాదించుకోవాలంటే వాల్మార్ట్ స్పెషల్ ఈవెంట్ ఉందని, దానికి రూ.35వేల నుంచి లక్షల రూపాయలు ఖర్చు వస్తుందని, అందులో చేరితే మీరు లక్షల్లో సంపాదించవచ్చంటూ నమ్మించారు. డబ్బులు పెట్టిన తరువాత టెలీగ్రామ్ గ్రూప్‌లో మేం బాగా సంపాదించుకున్నామంటూ సైబర్ నేరగాళ్లే చర్చించుకుంటూ బాధితులను రెచ్చగొట్టారు. బాధితుడు వాళ్లు చెప్పినట్లు దఫదఫాలుగా రూ. 5,68,238 పెట్టుబడి పెడుతూ వెళ్లాడు. అయితే స్క్రీన్‌పై మాత్రం భారీగా డబ్బు కన్పించినా వాటిని విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు లేకుండా పోయింది. ఇదంతా మోసమని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

☛ జవహర్‌నగర్‌కు చెందిన ప్రైవేట్ ఉద్యోగి అయిన బాధితుడికి వాట్సాప్‌కు వచ్చిన పార్ట్‌టైమ్ మెసేజ్‌కు స్పందించాడు. ప్రతిరోజు రూ.2వేల నుంచి రూ.8వేల వరకు సంపాదించుకోవచ్చని, అమెజాన్ ప్రొడక్ట్‌కు సంబంధించిన రివ్యూ రాయాల్సి ఉంటుందంటూ నమ్మించారు. మొదట మీరు టాస్క్ పూర్తి చేశారంటూ రూ.365 ఇచ్చారు. దీంతో నమ్మకం ఏర్పడగానే టాస్క్‌లు పెంచుకుంటే ఎక్కువ సంపాదించుకోవచ్చంటూ సూచించారు. ఇలా దఫ దఫాలుగా రూ.4.19లక్షలు సైబర్ నేరగాళ్లు బాధితుడి వద్ద నుంచి కాజేశారు.

☛ మరో బాధితుడికి వాట్సాప్‌కు మెసేజ్‌లో గూగుల్‌లో రెస్టారెంట్స్, చారిత్రత్మాక కట్టడాలకు సంబంధించి గూగుల్ రివ్యూస్ రాయాలని, రోజు రూ.15వేల నుంచి రూ.20వేల వరకు సంపాదించవచ్చంటూ నమ్మించారు. మొదట 30టాస్క్‌లు పూర్తి చేయగానే..రూ.500 మీ పేమెంట్ అంటూ బాధితుడి ఖాతాకు పంపించారు.మీరు పెట్టుబడి పెడితే ఎక్కువ టాస్క్‌లు వస్తాయని, దాంతో మీ సంపాదన కూడా బాగుంటుందంటూ నమ్మిస్తూ రూ. 5.70 లక్షలు దఫదఫాలుగా పెట్టుబడి పెట్టించి మోసం చేశారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

స్వరూపారాణి(ఫైల్)

ఉప్పల్, మార్చి 30:రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. బోడుప్పల్‌లో నివాసం ఉంటున్న మాగంటి స్వరూపా రాణి(58) ఎక్సైజ్ డిపార్ట్మెంట్‌లో స్టోర్ కీపర్‌గా పనిచేస్తున్నారు. యధా విధిగా డ్యూటీకి వెళ్లి సాయంత్రం శంషాబాద్ నుంచి తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో ఉప్పల్ ఎక్స్ రోడ్డులో అర్బన్ పార్కు వద్ద రోడ్డు దాటుతుండగా.. ముషీరాబాద్ బస్‌డిపోకు చెందిన బస్సు ఢీకొట్టింది. దీంతో స్వరూపరాణి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి ఒక కుమారుడు ఉన్నాడు. అతడు ప్రస్తుతం అమెరికాలో ఉంటున్నాడు. మృతురాలి భర్త సురేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఉప్పల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్ఐ ఉద్యోగం సాధించి.. పెండ్లి చేసుకుంటా..

ప్రియురాలితో 8 ఏండ్లు సహజీవనం చేసి ముఖం చాటేసిన ప్రియుడు

మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో యువతి ఫిర్యాదు

వెంగళరావునగర్, మార్చి 30: కొంచెం ఓపిక పట్టు.. పెండ్లికి తొందరపెట్టకు..ఎస్.ఐ ఉద్యోగం సాధించి నిన్ను పెండ్లాడతా.. నన్ను నమ్ము..అంటూ మాటిచ్చిన ప్రియుడు మాట తప్పాడు. 8 ఏండ్లు సహజీవనం చేసిన ఆ యువకుడు పెండ్లి చేసుకోననంటూ మొండికేశాడు. మోసపోయానని గ్రహించిన ఆ యువతి చేసేది లేక మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం.. యూసుఫ్‌గూడ యాదగిరినగర్‌లో నివాసం ఉండే సినిమాల్లో డ్యాన్సర్‌గా చేసే యువతి(29)కి బేగంపేట్ మహిళా డిగ్రీ కాలేజీలో చదువుకునే రోజుల్లో స్నేహితురాలి ద్వారా మహబూబాబాద్ జిల్లా గార్ల మండలానికి చెందిన భూక్యా వినోద్‌కుమార్(30) పరిచయమయ్యాడు. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారడంతో వినోద్ ప్రేమను ఆమె అంగీకరించింది. యువతి పెండ్లి ప్రస్తావన తెచ్చిన ప్రతిసారి నేను ఎస్.ఐ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నాను.. తొందరపడకు.. ఆందోళన చెందకు.. నీకు నేను ఉన్నానుగా.. నిన్నే పెండ్లాడుతానంటూ ఆమెను నమ్మించి శారీరకంగా లొంగదీసుకున్నాడు. దీంతో ప్రియురాలితో ఎనిమిదేండ్లు సహజీవనం చేశాడు. ఏండ్లు గడిచిపోతున్నా.. పెండ్లికి సాకులు చెబుతూ తప్పించుకుంటుండటంతో ప్రియుడి స్వగ్రామం గార్ల గ్రామానికి వెళ్లింది. దీంతో అక్కడ అతడి తండ్రి భూక్యా మంగీలాల్, తమ్ముడు భూక్యా అశోక్‌లు ఆ యువతికి నచ్చజెప్పి నీతోనే పెండ్లి జరిపిస్తామని చెప్పడంతో అక్కడి పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టకుండా నగరానికి వచ్చింది. గత ఫిబ్రవరిలోనే పెండ్లి చేసుకుంటానని ప్రియురాలికి మాటిచ్చిన ప్రియుడు మాటతప్పాడు. ఇంట్లో ఒప్పుకోవడంలేదని, నిన్ను పెండ్లి చేసుకోనని తేల్చి చెప్పాడు ప్రియుడు. దీంతో మోసపోయానని గ్రహించిన ఆ యువతి మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధిత యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు శనివారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి ఆత్మహత్య

కుమార్(ఫైల్)

కొందుర్గు, మార్చి 30: అప్పుల బాధతో ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కొందుర్గు మండలంలోని ఉత్తరాసిపల్లి గ్రామంలో వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన మల్గ కుమార్(28) ఒక ప్రైవేటు బస్సును కొనుగోలు చేశాడని, బస్సు రోజువారి ఖర్చులకోసం అప్పులు చేశాడని, చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఆందోళనకు గురయ్యేవాడని పేర్కొన్నారు. అయితే ఈ నెల 29న వ్యవసాయ పొలానికి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లాడని, తీరా ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించారు. మృతుడి తండ్రి ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవీందర్‌నాయక్ తెలిపారు.

చదవడం ఇష్టం లేక.. యువకుడి ఆత్మహత్య

జీడిమెట్ల, మార్చి 30: చదువుకోవడం ఇష్టం లేక మనస్థాపంతో ఓ యువకుడు ఫ్లై ఓవర్ ఫుట్‌పాత్‌పైకి ఎక్కి దూకడంతో తీవ్ర గాయాలకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం... ములుగు జిల్లా వాజేడు మండలం గుమ్మడి దొడ్డి పంచాయతీ సుందరయ్య కాలనీకి చెందిన అల్లి రాంబాబుకు ముగ్గురు సంతానం. మూడవ కుమారుడు అల్లి సాయి ప్రకాశ్(20) భద్రాచలంలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. సాయి ప్రకాశ్‌కు చదువుకోవడం అంతగా ఇష్టం లేకపోవడంతో గత నెల రోజుల కిందట కాలేజీ నుంచి ఇంటికి వచ్చి చదువుకోనని, ఏదైనా ఉద్యోగం చేస్తానని చెప్పాడు. తండ్రి మంచిగా చదువుకోవాలని బతిమిలాడాడు. వినకపోవడంతో గత 20 రోజుల కిందట హైదరాబాద్‌కు వెళ్తున్నానని, అక్కడ ఏదైనా ప్రైవేటు ఉద్యోగం చేస్తానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరి వెళ్లాడు. తన కొడుకు జాడ తెలుసుకుని ఈనెల 29న హైదరాబాద్‌కు చేరుకుని జీడిమెట్ల ప్రాంతానికి వచ్చాడు. కొడుకును కలుసుకుని మంచిగా చదువుకోవాలని మరోసారి బతిమిలాడటంతో తాను రానని మొండికేశాడు. తనను ఎలాగైనా ఇంటికి తీసుకెళ్తారనే భయంతో తన నుంచి దూరంగా పరిగెత్తుతూ ఫ్లై ఓవర్ ఫుట్‌పాత్‌పై నుంచి రోడ్డు మీదికి దూకాడు. దీంతో తలకు బలమైన గాయం కావడంతో వెంటనే సమీపంలోని ఓ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు నగరంలో ట్రాఫిక్ సూచనలు

సిటీబ్యూరో, మార్చి 30(నమస్తే తెలంగాణ): రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం నగరంలోని జూపార్క్ వద్ద ఉన్న మీర్‌ఆలమ్ ట్యాంక్ ఈద్గా, మసబ్ ట్యాంక్ వద్ద ఉన్న హాకీగ్రౌండ్ వద్ద పెద్దఎత్తున ముస్లింలు ప్రార్థనలు చేసుకుంటారని, ఈ నేపథ్యంలో పలు ప్రాంతాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశముందని ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్‌డేవిస్ తెలిపారు. బహదూర్‌పుర, కాలాపత్తర్, నవాబ్‌సాహెబ్‌కుంట, శాస్త్రిపురం, దానమ్మ గుడిసెలు, మసబ్‌ట్యాంక్, ఎన్ఎండీసీ, ఖాజామన్షన్, వన్‌ట్వెల్వ్ జంక్షన్, పీటీఐ జంక్షన్‌ల వద్ద రద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి వాహనదారులు ఉదయం 7 గంటల నుంచి 11.30 గంటల వరకు ఈ రూట్లలో తమ ప్రయాణాలను మార్చుకుని వేరే మార్గాల్లో వెళ్లాలని ఆయన సూచించారు.

రెస్టారెంట్‌లో అగ్ని ప్రమాదం

ఆమనగల్లు, మార్చి 30: ఆమనగల్లు పట్టణంలోని చైత్ర రెస్టారెంట్‌లో ఆదివారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం చేరవేశారు. ఎస్సై వెంకటేశ్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తూ కల్వకుర్తిలోని అగ్ని మాపక కేంద్రానికి సమాచారం అందించారు. అగ్ని మాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. విద్యుదా ఘాతంతో అగ్ని ప్రమాదం సంభవించి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఇందులో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఫర్నిచర్ ఇతర వస్తువులు పూర్తిగా అగ్నికి ఆహుతి అయినట్లు ఎస్సై తెలిపారు.

రెస్టారెంట్ వద్ద మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

అనుమానితుల గుర్తింపు వద్దే.. ఆగిన దర్యాప్తు

- కొనసా..గుతున్న దర్యాప్తు
- అనుమానితులను గుర్తించేందుకు దొరకని ఆధారాలు
- ఘటనపై స్పష్టతకు రాని పోలీసులు

సిటీబ్యూరో, మార్చి 30(నమస్తే తెలంగాణ): ఎంఎంటీఎస్ ఘటన జరిగి సరిగ్గా పది రోజులైంది. ఈనెల 22వ తేదీన ఎంఎంటీఎస్ రైలులో జరిగిన అత్యాచారయత్నం ఘటన మిస్టరీ ఇంకా వీడలేదు. ఇప్పటికీ పోలీసుల దర్యాప్తు కొనసాగుతూనే ఉన్నది. అనుమానితుల గుర్తింపు దగ్గరే దర్యాప్తు ఆగిపోయిందని పోలీసు అధికారులు చెబుతున్నారు. అసలు అనుమానితుడుగా చెబుతున్న వ్యక్తికి ఈ ఘటనకు సంబంధం ఉందా? లేదా? అనే కోణంలో పోలీసుల విచారణ జరుగుతున్నది. ఘటన జరిగిన రెండు రోజుల తర్వాత అనుమానితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు ఆ తర్వాత పలు కారణాల వల్ల నిందితులెవరనేది తేల్చుకోలేకపోతున్నారు. తాము అనుమానితుడుగా పట్టుకున్న వ్యక్తి విషయంలో ఘటనలో ఉన్నాడా? లేదా? అనే విషయం కూడా పోలీసులకు స్పష్టత లేదు. మరోవైపు పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విస్తృతంగా తనిఖీలు చేపట్టినా సమస్య కొలిక్కి రావడం లేదు. సుమారు రెండు వందల మంది పోలీసులు ఈ ఘటన మిస్టరీని ఛేదించడానికి పనిచేస్తున్నారు. అయినా ఫలితం లేకుండా పోతుందని పోలీసులే చెబుతున్నారు.

పోలీసులకు అడ్డంకిగా మూడు సమస్యలు

బాధితురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆమె నుంచి తీసుకున్న వాగ్మూలం, ఆ తర్వాత అనుమానితుల ఫొటోలు చూపిస్తే అందులో ఇద్దరిని అనుమానించడం, ఆ ఇద్దరు అనుమానితులను తీసుకొచ్చి చూపిస్తే వారిలో ఒకరిని చూపించి ఇతనే అని చెప్పడంతో ఘటన ఓ కొలిక్కి వచ్చిందనుకున్నారు పోలీసులు. కానీ మళ్లీ అనుమానితుడి విషయంలో అతను పూర్తిగా మత్తుకు బానిస కావడంతో పాటు అతడికి ఫోన్ కూడా లేకపోవడం, చిన్నచిన్న నేరాలకు పాల్పడే పాత నేరస్తుడు కావడంతో పోలీసులు మొదట అతడే నిందితుడనుకున్నారు. కానీ అతనే అని నిర్ధారించడానికి సైంటిఫిక్ ఎవిడెన్స్ దొరకకపోగా, అసలు అతడు ఎంఎంటీఎస్‌లో ప్రయాణించాడనడానికి ఆధారాలు కూడా లేకపోవడంతో దర్యాప్తు మళ్లీ మొదటికి వచ్చిందని పోలీసులు చెప్పారు. అయితే బాధితురాలు ముఖానికి, తలకు బలమైన గాయాలు కావడం, పళ్లు ఊడిపోవడంతో ఆమె ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. ఇప్పటికే ఆమెకు పలు శస్త్రచికిత్సలు జరిగాయి. దీంతో ఆమె పోలీసులతో ఘటనకు సంబంధించి వివరంగా మాట్లాడలేకపోతుందని పోలీసులు చెప్పారు. ఘటన మిస్టరీని ఛేదించడంలో పోలీసులకు మూడు సమస్యలు అడ్డంకిగా మారుతున్నాయి. ఒకటి ఘటన జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాలు లేకపోవడం, మరొకటి ప్రత్యక్ష సాక్షులు ఒక్కరు కూడా లేకపోవడంతో అనుమానితుడిని నిందితుడిగా ఎలా నిర్ధారించాలో తేల్చుకోలేక, అతడి విషయంలో స్పష్టత రాక ఇంకా ఈ ఘటన చిక్కుముడి వీడటం లేదు. మూడవది ప్రధానంగా బాధితురాలు ఘటన గురించిన స్పష్టంగా వివరాలు చెప్పలేకపోవడం వల్ల కేసు చిక్కుముడి వీడటం లేదు. ఆమె పూర్తిగా కోలుకొని ఘటనపై వివరాలు చెబితే తప్ప కేసు ముందుకు సాగేలా లేదని దర్యాప్తు బృందంలో ఉన్న ఓ అధికారి చెప్పారు.

లారీని ఢీకొట్టిన బస్సు..10 మందికి గాయాలు

ప్రమాదంలో దెబ్బతిన్న ఓల్వో బస్సు ముందుభాగం

కొత్తూరు, మార్చి 30: లారీని వెనుక నుంచి ఓల్వో బస్సు ఢీకొట్టడంతో బస్సులో ఉన్న 10 మందికి గాయాలు అయ్యాయి. ఈ ఘటన కొత్తూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని నాట్కో జంక్షన్ వద్ద ఆదివారం తెల్లవారుజాయున జరిగింది. కొత్తూరు సీఐ నరసింహారావు వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా పెబ్బేరు నుంచి పీడీఎస్ బియ్యంతో రాజేంద్రనగర్ వెళ్తుంది. అయితే నేషనల్ హైవే 44పై కొత్తూరు మున్సిపాలిటీ నాట్కో జంక్షన్ వద్దకు రాగానే బీసీవీఆర్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు వెనుక నుంని లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సులోని రాజేంద్ర, బాలాజీ, ఆయన భార్య, బస్సు డ్రైవర్ శ్రీనివాసులుతో పాటు మొత్తం 10 మందికి గాయాలయ్యాయి. వీరిని వైద్యం కోసం ఆస్పత్రికి తరలించారు. లారీ డ్రైవర్ ఓంకార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మురళీగౌడ్ తెలిపారు.

సైబరాబాద్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

222మంది మందుబాబులు పట్టివేత

సిటీబ్యూరో, మార్చి 30(నమస్తే తెలంగాణ): మద్యం మత్తులో జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు పెద్దఎత్తున డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. శనివారం ఒక్కరోజు జరిపిన ఈ తనిఖీలలో మొత్తం 222 మంది మందుబాబులను పట్టుకున్నారు. వీరంతా మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ బ్రీత్ ఎనలైజర్ పరీక్షల్లో దొరికిపోయారు. పట్టుబడిన వారిలో 163 మంది ద్విచక్ర వాహనదారులు ఉండగా, 9మంది త్రిచక్ర వాహనదారులు, 48 మంది నాలుగు చక్రాల వాహనదారులు, ఇద్దరు భారీ వాహనదారులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా.. బ్లడ్ ఆల్కాహాల్ కాన్సంట్రేషన్(బీఏసీ) రేంజ్ 200ఎంజీ/100ఎంఎల్ నుంచి 500ఎంజీ మధ్య 13 మంది ఉన్నారని, బీఏసీ రేంజ్ 500ఎంజీల కంటే ఎక్కువగా ఉన్నవారు 5మంది ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు పట్టుబడిన వాహనదారులందరినీ న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు తెలిపారు. కాగా, మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమై ఇతరుల ప్రాణాలు తీస్తే వారిపై భారతీయ న్యాయ సన్హిత 2023 చట్టం, 105 సెక్షన్ కింద గరిష్ఠంగా 10 ఏండ్ల వరకు జైలు శిక్ష, జరిమానా విధించడం జరుగుతుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

గ్రూప్ -1 లో ప్రతిభ కనబర్చిన అభ్యర్థులు

మోనికారాణి

కులకచర్ల, మార్చి 30: సమయస్ఫూర్తి, సమయపాలనతో ఎలాంటి ఉద్యోగానికైనా ఎంపిక కావచ్చని కులకచర్లరే చెందిన తుప్పలి మోనికారాణి నిరూపించింది. గ్రూప్1 ప్రిలిమ్స్‌లో 98 మార్కులు సాధించి మెయిన్స్‌లో 467.5ర్యాంకు సాధించింది. స్టేట్ జీఆర్ఎస్‌లో 263వ ర్యాంకు సాధించింది. ఎస్సీ కేటగిరిలో 16వ ర్యాంకు సాధించింది. దీంతో గ్రూప్1 ఉద్యోగానికి ఎంపికైంది. మోనికారాణి కులకచర్ల గ్రామానికి చెందిన తుప్పలి అశోక్‌కుమార్ భార్య తుప్పలి మోనికారాణి మొదటిసారి గ్రూప్1 అధికారిగా ఎన్నికైంది. 2010లో నిర్వహించిన ఏపీపీఎస్‌సీ గ్రూప్4లో సీఐడీ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించింది. 2012లో వీఆర్వో పోస్టుకు ఎంపికైన ఆమె హైదరాబాద్ జిల్లాలో 10వ ర్యాంకు సాధించింది. ప్రస్తుతం ఇంటర్మీడియట్ బోర్డులో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నది.

168వ ర్యాంకు సాధించిన గొల్ల మారుతి

కులకచర్ల మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన గొల్ల అంజిలయ్య కుమారుడు గొల్ల మారుతి గ్రూప్-1లో స్టేట్ 168వ ర్యాంకు సాధించాడు. ఇటీవల నిర్వహించిన గ్రూప్1 పరీక్షలో తన ప్రతిభను చూయించి గ్రూప్‌లో స్టేట్ 168వ ర్యాంకు సాధించాడు. తమ కుమారుడు గ్రూప్‌లో స్టేట్ ర్యాంకును సాధించడంపై మారుతి కుటుంబ సభ్యులు సంతోశం వ్యక్తం చేశారు. మండలానికి చెందిన యువకుడు గ్రూప్1లో ప్రతిభను కనబర్చడం అభినందనీయమని పలువురు అభినందించారు.

ఆమనగల్లులో..

రాష్ట్రస్థాయిలో 187వ ర్యాంకు

ఆమనగల్లు, మార్చి 30 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలోని గుర్రంగుట్ట కాలనీకి చెందిన వ్యవసాయదారులైన కావటి యాదయ్య , పార్వతమ్మ కుమారుడు కావటి మల్లేశ్ యాదవ్ ఇప్పటికే మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికై తన ప్రతిభను చాటుకున్నాడు. నేడు వెలువడిన గ్రూప్ 1 మెరిట్ లిస్టులో రాష్ట్ర స్థాయిలో 187వ ర్యాంకు, మల్టీజోన్ 2 విభాగంలో 92 వ ర్యాంకు సాధించాడు. అంతకుముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శిగా, గురుకులంలో టీజీటీగా, గురుకులంలో పీజీటీగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. ప్రస్తుతం గురుకుల కళాశాలలో జూనియర్ లెక్చలర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఉన్నత ఉద్యోగం సాధించాలన్న లక్ష్యంతో గ్రూప్ 1లో కష్టపడి ఉత్తమ ర్యాంకు సాధించటం పట్ల కుటుంబ సభ్యులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-330722

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-329239

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916, స్పాట్ క్యాష్. NT-330718

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకా